# తలకుమించిన పనులు

* రచన: శ్రీ రాజేంద్ర *

కాలేజీకి వెళ్ళిచేరి పాతికరోజులైన పూర్తి కాలేదు. నారూంలో కూర్చుని చదువుకొంటున్నాను. ఆ రోజు శనివారం. గదిముందు తపాలా బంట్రోత్ "రామారావ్ - 'టెలిగ్రాం' సార్!" అన్నాను. నేను నివ్వెరపోయాను. నాలోవూహాతరంగాలు పెల్లుబికి రాసాగినవి. నేను వచ్చేవేళకు ఇంట్లో మా అమ్మకు జబ్బుగావుండింది. నిన్ననే క్షేమంగా, ఆరోగ్యంగా వుందని వుత్తరం వచ్చింది. మరేమైయుండాలి. నాకేమీ తోచలేదు. అన్నకు పెళ్ళి ప్రయత్నాలు జరుగుతూవుండింది. వివాహ ముహూర్త నిశ్చయమైందేమో. వివాహమైతే మరి టెలిగ్రాం ఎందుకు! కొంపతీసి మరెవరికీ, మరే అపాయమూ సంభవించ లేదుకదా! తినబోతుండగా రుచెందుకు లెమ్మని టెలిగ్రాం తీసుకొన్నాను. ఆతృతతో చదివెను గబగబా.

నావంటిపై ప్రాణము నిలువలేక పోతోంది. అర్ధగంట నాకీ ప్రపంచమే అయోమయంగా తోచింది. టెలిగ్రాం మళ్ళీ చదివాను. కోపం వచ్చింది. దుఃఖంవచ్చింది. రెండూద్విగుణీకృతమై ఏడ్చాను. క్రిందపడి పొర్లాను. మానాన్నను తలచుకొని నవ్వేను. ఏంచేసినా హృదయభారం కించతైనా తగ్గు ముఖంపట్టలేదు. ఆ టెలిగ్రాం నాతలలో నానువలె సంచరించి కలతపెట్టింది. ఆ టెలిగ్రాంలో ఇల్లా వుంది:—

—"వెంటనే రావాలి. నీకు పెళ్ళినిశ్చయమైంది. మీ నాన్న—"

ఎంత నిరంకుశత్వం. ఏం అన్యాయం. పెళ్ళంటే గోలీకాయల ఆటలాగుంది. ఈ పెళ్ళి అనేది మానవ జీవితంలో అతి ముఖ్యఘట్టమేం కాకపోయినా, పెళ్ళికూతురు మాత్రం పూరి జీవితమంతా ముఖ్యమైంది. బాధ్యత కలదిన్నూ అటువంటప్పుడు ఇంత విపరీతంగా ఎవర్నో తెచ్చి నాకు ముడిపెడుతున్నారు. వివాహం విద్యానాశనం అన్నారు. బహుశా ఈ మాట కొందర్లో చెల్లకపోవచ్చుగానీ, నా విషయంలో మాత్రం అక్షరాలారావర్తించి తీరుతుందనడానికి నాకేమాత్రం సందేహమేలేదు.

మా అన్నకు ఇంకా వివాహం కాలేదు. బహుశా ఇద్దరికీ ఒకేమారేమో! అయోమయంగాలేచి రూంకు తాళంవేసి ట్రైనెక్కి ఇల్లుచేరుకున్నాను.

ఇంట్లో అందరూ మహా సంబరంగావున్నారు. పిల్లలు బలే ఖుషీగావున్నారు. ఇంట్లో పెళ్ళంటే ముఖ్యంగా పిల్లలకు మహాసరదా. పెళ్ళిజరుగుతూంటే, తమ కెప్పుడురా ఈ ఘడియలూ అనుకొంటారు మరి. నేనూ అలా అనుకొనే వాణ్ణి యిదివరలో.

అమ్మ యేమేమో చెప్పింది. నేనొక ఇంటి వాణ్ణవుతానని, నా సంసారాన్ని చూచి అమ్మ ఎంతో ఆనందంతో కాలం వెళ్ళబుచ్చుతుందనీ చెప్పింది. నాకవన్నీ ఏమీనచ్చలేదు. నాకష్టనష్టాలన్నీ అమ్మకు చెప్పివేశాను. నా మధుర స్వప్నాలు అమ్మకు నివేదించాను ఏడ్చాను.

లాభంలేకపోయింది. నా కన్నీరు, బూడిదలో పన్నీరయింది.

నా వివాహం జరిగిపోయింది. మా అన్నకు కాలేదు. అందుక్కారణం నాకు తెలియదు. తెలిస్తే వెంటనే ముందూ మీకే చెప్పేదాం అమ్మ నడిగితే, ఆమాటే వద్దంటుంది. నాన్న నడుగుదామనుకొంటేనే, భయమేస్తుంది.

నాకు పూర్తిగా ఇష్టంలేక పోయినా నా కాలేజీ చదువుకు స్వస్తివాకం చెప్పాల్సి వచ్చింది. మొన్ననే మాకున్న కొద్ది పొలాన్నీ అమ్మి, నన్ను కాలేజీ పంపించారు. ఆ డబ్బు కాస్తా పెళ్ళి ఖర్చులపేరిట అయిపోయింది. అన్న ఇంటర్ చదువుకొని కలెక్టర్ ఆఫీసులో గుమాస్తా అయ్యాడు. నాన్న తాలూకాఫీసు గుమాస్తాగిరీ వెలిగిస్తూవుండి, మొన్ననే రిటైర్ అయి, ఇప్పుడో ప్రైవేట్ కంపెనీలో గుమాస్తాగా వుంటున్నాడు. తమ్ముడొకడు నాల్గవ ఫారం చదువుతున్నాడు, ఇంకో అమ్మాయి ఎలిమెంటరీ స్కూల్లో చదువుతుంది.

నా కెక్కడా ఎవ్వరూ ఉద్యోగం దొరకలేదు. ఎక్కడైనా ఎప్పుడైనా పదివేల రూపాయల పర్సులయినా దొరకవచ్చుగానీ, ఈఉద్యోగంమాత్రం దొరకేలా లేదు. అన్ని ఆఫీసులకు అన్ని కంపెనీలకు దరఖాస్తుల పేరిట దాదాపు వంద రూపాయలు ఖర్చుపెట్టేశాను. ఒక్క సంవత్సరం హోరాహోరీ పోరాడి, చివరికి, మావూళ్ళోనే ఓ లాయరుదగ్గర గుమాస్తా నయ్యాను. మాకుటుంబమే గుమాస్తాల కుటుంబ మాయెమరి! నేను మాత్రం బి. ఎ. ఎమ్మేలు చదివి ఓ పెద్ద వుద్యోగం చేద్దామనుకొన్నాను. కలలు కనడం సులబమే కానీ, కలలు ఆచరణలో కష్టసాధ్యం. ఆచరణలో సాధ్యమయ్యేది కలలో కష్టసాధ్యం!

నేనోరోజు నా మిత్రుడు బాబ్జీరావును, ఆయన ఇంటిలో కలుసుకొన్నాను. నా పెళ్ళి తర్వాత మొట్టమొదట సారిగా, ఆవూరెళ్ళి, ఆయన్ని కలుసుకొన్నాను. ఆయన ద్వారా తెలుసుకొన్నాను నాపెళ్ళి తతంగం పూర్తిగా.

"నా వివాహం మానాన్నకూడా చేయదలచలేదుట. మా అన్నకో, అమ్మాయిని చూడ్డానికని, బయలుదేరి వెళ్ళుతుండగా బంగారుపాళ్యంలో ఆగేరట. అక్కడ మా నాన్న బాల్యస్నేహితున్నొకణ్ణి, ఆయన ఇంట్లో కలుసుకొన్నాడుట. అక్కడే ఒకపూట విందు చేశారట. ఆరాత్రి మాటల సందర్భంలో, మా అన్న వివాహము, నాచదువు వచ్చాయట. మా అన్నకు అమ్మాయి కోసం చూస్తూన్నాయనీ, నేను పొలాలమ్మిన డబ్బుతో ఇంటర్ చదువుతున్నాననీ చెప్పాడట. మానాన్న, పెద్దబ్బాయి వివాహ ఖర్చులకేమి చేయదలచారని అడిగాడటా పెద్ద మనిషి. మా అన్న పెళ్ళి ఖర్చులకు, మా అన్నే కొంత డబ్బు నిల్వచేసివున్నాడని చెప్పాడట మానాన్న. "ఆ అయితే మరి చిన్నబ్బాయి గతీ! ఇప్పుడే దాదాపు ఇరువది ఏళ్ళ వాడయ్యాడుగా ఇక చదివితే కనీసం నాలుగేళ్ళయినా చదువాలి! ఈ రెండేళ్ళకేమో పొలం డబ్బులున్నాయి. మళ్ళీ ఏం చేస్తావు? కాబట్టి అబ్బాయిని చదివించడం

మనకు తలకుమించినపని పోనీ ఎలాగో నాలుగేళ్ళు చదివిస్తా వనుకొందాం! అప్పటికి చదువు పూర్తయేలోగా, అబ్బాయికి దాదాపు పాతికేళ్ళ వయస్సవుతుంది. ఇక అప్పుడే పెళ్ళి చేయాలి. అప్పుడు డబ్బు ఎక్కడ్నుంచి తేవడం? కనీసం పదిసంవత్సరాలు ఉద్యోగం చేసి, కొంత, కొంతగా మిగులబెట్టి, చేర్చినా, పెళ్ళి ఖర్చులకు సంపాయించుకోలేడు. కాబట్టి ఇప్పుడు చిన్నబ్బాయికి. మొదట పెళ్ళిచేసేయ్, ఎటూ పొలండబ్బులు వుందనేవుంది. దాంతో అయిందనిపించేయ్. అబ్బాయి కేదైనా ఉద్యోగం రాకపోదు. ఏదోలా బ్రతికిపోతాడు అవసరంగా ముసలాడు నీవు కష్టపడ్డమెందుకూ అని సలహాయిచ్చేడట, ఆ పుణ్యాత్ముడు.

మానాన్న ఆయనగారి తెలివికి మెచ్చుకొని, ఉబ్బితబ్బిబ్బయి పోయాడట మరోవిషయం కూడా చెప్పాడుటతను.

"ఈ వూళ్ళోనే మా అన్న కుమార్తెవుంది. కాబట్టి అమ్మాయికోసం నువువేరుగా అన్వేషించవలసిన అవుసరంలేదు."

ఇంకేంవారం రోజులోనే ముహూర్తం నిశ్చయించేశారు. నాన్నవచ్చి ఇంట్లో చెప్పి, అందర్నీ రప్పించేశాడు." ఈ విషయాలన్నీ మా బాబ్జీకి స్వయంగా ఆ పెద్దమనిషే చెప్పాడట ఓ రోజు, పెళ్ళి తర్వాత విషయాలు చెబుతాను వినమని చెప్పేశాను. ఆ విషయాలన్నీ మీకుగూడా చెప్పేస్తున్నా, వినండి.

రూములో చదువుకుంటుంటే టెలిగ్రాం వచ్చింది. ఊరుచేరాను. పెళ్ళయింది, ఇక ఇప్పటికేనా కాలేజీ చదువులు నట్టేటకలిసి పోయిందని తెలుసుకొనేవుంటారు. పెళ్ళయిన సంవత్సరానికి ఉద్యోగమైంది. ఉద్యోగమైన ఆర్నెల్లకు మా ఆవిడ జబ్బుపడింది. హాస్పిటలులో చేర్పించాను. ఆమెను బ్రతికించుకోడానికి నేను శక్త్యానసారం, సర్వవిధాలా ప్రయత్నించాను, చివరికి నా అర్థాంగి నాకు దక్కకుండా పోయింది. భార్యను, గర్భములోవున్న శిశువునీ - ఇద్దర్నీ పోగొట్టుకొన్న నిర్భాగ్యుణ్ణయినాను. ఆవిడ హాస్పిటలులోవుండగా ఎన్నో మార్లు, ఎన్నోమందులకు బ్యాట్‌లు వ్రాసి యిచ్చారు. ఒక్క మారైనా తెచ్చినపాపాన పోలేదనేను. ధర్మాసుపత్రిలోని, ధర్మాన్ని తలచుకొంటూ వుండిపోయానంతే. అన్ని విషయాలు మీకే చెప్పేశాను. నాతప్పేమయినా వుంటే క్షమించండి, క్షంతవ్యుణ్ణి, సహృదయులారా. శెల్.

బహిష్టు
"దేవీ మాత్రలు" (Registerod by the Central Drugs Laboratory Govt. of India under No. CDL/688) ఏ కారణమువల్లనైనను, ఎన్ని నెలలుగానైనను ఆగిన బహిష్టును అతిశీఘ్రముగాను గ్యారంటీగాను అతిసులభముగాను వెంటనే జారీచేయును. వేనకువేలు ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల దివ్య ఔషధము. నకలి మందులను వాడి మోసపోకుడు. ధర (Ordinary) రు. 8-8-0. (Special) కొన్నినెలలుగా ఆగినవాటికి రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకము.
గర్భనిరోధం
"స్పెక్ పిల్సు" (Regd No. 266) సంతానము కోరనివారు 12 రోజులు సేవించిన శాశ్వతముగా 6 సం॥ లకు గర్భము కలుగదు. బహిష్టు మామూలుగా తొలుతూవుంటారు. వేనకువేలు ప్రశంసాపత్రములు పొందిన గ్యారంటీగల ఔషధము. ధర రు. 12-0-0. వి. పి. పి. ప్రత్యేకము.
SEENU & COMPANY
POST BOX NO. 1638 ( ) MADRAS-1
బ్రాంచి సింగపూరు. : : ఏజంట్సు: కొలంబో.